కార్మికులంతా.. సంఘటితంగా పోరాడాలి

మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కురుమయ్య

మైలార్‌దేవ్‌పల్లి : కార్మికులు సంఘటితంగా పోరాడాలని రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జి.కురుమయ్య, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ అన్నారు. కాటేదాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశాన్ని సోమవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ..కాటేదాన్‌లో కార్మికులు అధికంగా ఉన్నారని, లేబర్ అధికారులు స్పందించి భవన నిర్మాణ కార్మికులందరికీ ఇన్సూరెన్స్, వసతి కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు ఎల్ఐసీ సంస్థకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుందన్నారు. 23 న రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి చేస్తామన్నారు.

నూతన కమిటీ ఎన్నిక ..

కాటేదాన్ అడ్డాకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమలనాయక్, ఉపాధ్యక్షులుగా కేశవులు శేఖర్, కొండయ్య, జయన్న, కార్యదర్శిగా జైమన్యం, సహాయ కార్యదర్శులుగా ప్రకాశ్, నాగార్జున్, కోశాధికారులుగా బి.రవికుమార్, ఎం.నిరంజన్, కార్యనిర్వాహణ అధికారులుగా బి.రాములు, బి.లక్ష్మణ్, బి.తిరుపతయ్య, పి.నర్సింహులు నియమితులైయ్యారు.

రాజీవ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

ఎర్రగడ్డ : ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డాక్టర్ ఎం.ప్రసాద రావు పేర్కొన్నారు. ఇప్పటివరకు అధ్యక్షుడుగా కొనసాగిన కె.వినయ్ సాగర్ మళ్లీ అదే పదవిలో నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడుగా సయ్యద్ నసీర్, ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రశేఖర్, కోశాధికారిగా ఎస్.మోహనరావు, సంయుక్త కార్యదర్శిగా జి.వివేకానంద, కార్యవర్గ సభ్యులుగా పి.జగన్నాథం, ఎస్.లక్ష్మీదేవి ఎన్నికయ్యారు.

హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని కలిసిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 9 : బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వారు పార్టీ మారిన కార్యకర్తల బలం తగ్గలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పీడిస్తుందన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిని కలిశారు. డివిజన్ పరిధిలోని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలు అంశాలపై సమావేశమై చర్చించారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎమ్మెల్యేలు మారినప్పటికీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బలంగా ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌లపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టులాంటిదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపొందుతుందన్నారు. రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేశ్, మాజీ కౌన్సిలర్ సోమ శ్రీనివాస్‌గుప్తా, రాము యాదవ్, అక్కం రఘుయాదవ్, బండ్ల రాజేశ్, భగవాన్‌దాస్, ఉప్పల శ్రీను, కొండపల్లి జగదీశ్, కార్తీక్ ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, సోమ సందీప్ గుప్తా, కిశోర్, రవిముదిరాజ్, శివ, రాయుడు, రామకృష్ణ, రాజ్‌కుమార్, పూజారి రవి, ఆకుల శ్రీనివాస్, అంగత్ రిషి, భాస్కర్, నవీన్ ముదిరాజ్, రెనాల్డ్ పాల్గొన్నారు.

బండ్లగూడ : హైదర్‌గూడ గాంధీవిగ్రహం వద్ద మహాఅన్నదానం కార్యక్రమంలో భక్తులు



ఎర్రగడ్డ హేమవతినగర్ మండపంలో ఏసీపీ వెంకటరమణ, ఎస్‌హెచ్‌ఓ, కమిటీ ప్రతినిధులు

మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ మణికొండ మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డీఈ దివ్యజ్యోతి, ఏఈఈ సంజయ్ పాల్గొన్నారు.

- మణికొండ

ఎంజీఐటీలో.. ఏసీఎం స్టూడెంట్ చాప్టర్

మణికొండ, సెప్టెంబర్ 9: ఫ్యాకల్టీలు తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకోని విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కళాశాల సీఏస్ఈ డిపార్ట్‌మెంట్ ఏసీఎం స్టూడెంట్ చాప్టర్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఏసీఎం వైస్ చైర్మన్ డాక్టర్ మునిరాజునాయుడు వడ్లమూడి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ డాక్టర్ సి.ఆర్.కె.రెడ్డి, ఏసీఎం స్టూడెంట్ చాప్టర్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ సుజిని, డాక్టర్ సతీశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజీ సేవలు చిరస్మరణీయం

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు సేవలు చిరస్మరణీయమని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రజా సమస్యలపై గళమెత్తడమే కాకుండా, మన యాస.. మన భాష కొరకు కలలు కన్న మహానుభావుడని గుర్తుచేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

- వ్యవసాయ యూనివర్సిటీ

నిమ్స్‌లో కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, వైద్యుల బృందం పూలమాల వేసి నివాళులర్పించారు - ఖైరతాబాద్

తెలంగాణ ఆత్మగౌరవం కోసం జాతిని జాగృతం చేసిన కాళోజీ జీవితం అందరికీ ఆదర్శమని ఓయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కిషన్‌రావు, బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణంలో కాళోజీ జయంతి సందర్భంగా అవధాన కార్యక్రమం శతావధాని అయితగోని వెంకటేశ్వర్లు నిర్వహించారు. వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులును అందజేశారు. - హిమాయత్‌నగర్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలను మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ శరత్‌చంద్ర, డీఈఈ యాదయ్య పాల్గొన్నారు.

- బండ్లగూడ

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి

వినాయక నిమజ్జనానికి అన్నిఏర్పాట్లను పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం చైర్మన్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలిసి నిమజ్జనంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డీఈ దివ్యజ్యోతి, ఏఈఈ సంజయ్, కౌన్సిలర్లు, కో - ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

- మణికొండ

పోర్టబుల్ వాటర్‌ట్యాంక్ సిద్ధం

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 9 : వినాయక విగ్రహాల నిమజ్జనానికి పోర్టబుల్ వాటర్ ట్యాంక్ సిద్ధమయింది. యూసుఫ్‌గూడ సర్కిల్ వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో ఈ మినీ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. పనులను ఈఈ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఈఈ లు రామచంద్రరాజు, శ్రీరాములు, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి చేపట్టారు. జలమండలి ఆధ్వర్యంలో పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లో నీటిని నింపే పనులను చేపట్టారు.

యువతిని వేధించిన రైల్వే ఉద్యోగి అరెస్ట్

వెంగళరావునగర్ : యువతిని వేధించిన రైల్వే ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం..ఇంజనీర్స్ కాలనీలో 2వ తేదీన వెళ్తున్న యువతిపై ఓ ఆకతాయి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నంబర్‌ప్లేట్ లేని బైక్‌పై ప్రయాణిస్తూ వేధించినట్లు సీసీ ఫుటేజ్‌లో గుర్తించారు. బైక్‌ను మధురానగర్ మెట్రోస్టేషన్ వద్ద పార్కింగ్ చేస్తున్నట్లు గమనించారు. నిందితుడు వెంకట్‌గిరికి చెందిన సయ్యద్ షుకూర్‌గా గుర్తించగా.. వికారాబాద్ రైల్వేస్టేషన్‌లో బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తుంటాడని తేలింది. షుకూర్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

బస్సుపై రాళ్లు రువ్విన నిందితులు..

ఆర్టీసీ సిటీ బస్సుపై రాళ్లురువ్విన ఇద్దరిని మధురానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన రాకేశ్‌తో పాటు 17 ఏండ్ల బాలుడు బైక్‌పై యూసుఫ్‌గూడ నుంచి ఎస్ఆర్ నగర్‌కు బయల్దేరారు. సికింద్రాబాద్ వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సు హారన్ మోగించినా సైడ్ ఇవ్వక.. బస్సుకు అడ్డంగా నడిపారు. బైక్‌ను రోడ్డుపై నిలిపి..బస్సులోకి జొరబడి డ్రైవర్, కండక్టర్లను దూషించి దాడికి యత్నించారు. ప్రయాణికులు సర్దిచెప్పడంతో దిగిన ఆ ఇద్దరు వెంగళరావునగర్ కాలనీ వద్దకు రాగానే బస్సుపై రాళ్లు రువ్వగా.. బస్సు వెనుక వైపు అద్దాలు పగిలిపోయాయి. డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. ద్విచక్ర వాహనం నంబర్‌ప్లేట్ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మండపాల్లో పూజలు..అన్నదానాలు

మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వినాయకుడికి కౌన్సిలర్ రేఖ గుప్త, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పూజలు చేశారు. అనంతనం భక్తులు, ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు. - శంషాబాద్ రూరల్

కోకాపేట్‌లోని లాంజ్ అపార్ట్‌మెంట్స్‌లో గణేశ్ మండపం వద్ద కళాకారణి టి.హర్షిత నేతృత్వంలో బేబీ జాన్వీరెడ్డి, అధికశ్వి, అనుశ్రియ శ్రీరామ్, అవ్యుక్తరెడ్డితూమ్, నందిత శ్రీజిత్ వారియర్, మాచినేని తన్విక నృత్య ప్రదర్శనలు చేశారు. - మణికొండ



బోరబండ ఎస్సార్టీనగర్‌లో బొట్టు శివ, శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

అత్తాపూర్‌లోని మణికంఠ భక్తసమాజం ఆధ్వర్యంలో భాగంగా పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

ఖైరతాబాద్ మహాగణపతిని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పి. విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం రాత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తె పుట్టిన రోజు వేడుకల్లో బడా గణేశ్ మండపం వద్ద నిర్వహించారు. లక్ష రుద్రాక్షలతో భక్తులు పూజలు చేశారు
- ఖైరతాబాద్

ఉచిత నీటి సరఫరా..

వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు సరఫరా చేయాలని జలమండలి డివిజన్-6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ అధికారులకు ఆదేశించారు. ఎల్లారెడ్డిగూడ సెక్షన్ మేనేజర్ శ్యామ్ యూసుఫ్‌గూడలో మండపాల వద్ద పనులను పరిశీలించారు.

- జూబ్లీహిల్స్

లక్ష్మిరామ్ హరన్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బతుకమ్మ అడుతున్న మహిళలు

- బండ్లగూడ

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి

కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు

జూబ్లీహిల్స్,సెప్టెంబర్ 9 : పాస్టర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పొరేటర్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కేఎం ఆంధ్రూపాల్, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, కోశాధికారి ఎన్.సత్యానందం, ఉపాధ్యక్షులు మోజెస్, ప్రభాకర్, శ్రీనివాస్, నేమ్‌రాజు, పరంజ్యోతి పాల్గొన్నారు.

సమస్య రహిత డివిజన్‌గా..

రహ్మత్‌నగర్‌ను సమస్యల రహిత డివిజన్‌గా తీర్చిదిద్దాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ అభివృద్ధిపై అన్ని బస్తీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరయ్యాయని.. వాటిని సద్వినియోగం చేసే దిశగా పనిచేయాలన్నారు. గా డివిజన్‌లో నలుమూలలా నెలకొన్న సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు మందుల్లేవ్..వైద్యులకు జీతాల్లేవ్

సోమాజిగూడ డివిజన్ బీఎస్‌మక్తాలోని బస్తీ దవాఖాన

ఖైరతాబాద్, సెప్టెంబర్ 9 : గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు మందులు, సౌకర్యాలు లేక కూనారిల్లుతున్నాయి. జీహెచ్ఎంసీ సర్కిల్ - 17లోని ఖైరతాబాద్, సోమాజిగూడ, సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్ల పాటు సర్కిల్ 18 పరిధిలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, షేకపేట, వెంకటేశ్వర్ల కాలనీల్లో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారు. దవాఖానలో వైద్యాధికారి, నర్సింగ్, సపోర్టింగ్ స్టాఫ్ ఉంటారు. అయితే కొన్ని నెలలుగా ప్రభుత్వం, వైద్య శాఖ వారిని విస్మరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఐదు నెలలుగా అందని జీతాలు..

బస్తీ దవాఖానల్లో ఉన్న వైద్యాధికారులకు ఐదు నెలల నుంచి వేతనాల్లేవంటే నమ్మశక్యం కాదు. వారితో పాటు అందులో చాలి చాలనీ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ నర్సింగ్, సపోర్టింగ్ సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారింది. వేతనాల్లేక ఇబ్బందులు పడుతున్నామని, డీఎం అండ్ హెచ్‌వో, అధికారుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి పంపించాం, రిలీజ్ కాలేదని చెబుతున్నారని పలువురు వైద్యులు వాపోతున్నారు. చివరకు నిర్వహణ ఖర్చులు సైతం వైద్యులే భరించుకుంటున్నారు. వైద్య శాఖ నుంచి ఇంకా పీఎఫ్ఎంఎస్ బిల్లులు రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని వైద్యులు చెబుతున్నారు.

మందుల కరువు..

జ్వరం, నొప్పులు, విటమిన్, బీపీ, షుగర్, థైరాయిడ్ అన్ని వ్యాధులకు మందులు లభించేవి. కానీ ఆర్నెళ్లుగా మందుల కొరత ఏర్పడింది. ప్రతి రోజు తప్పకుండా వేసుకోవాల్సిన బీపీ, షుగర్ ట్యాబెట్లు సైతం అరకొరగా సంబంధిత శాఖ పంపిస్తుండడంతో రోగులకు ఏం సమాధానం చెప్పుకోవాలో అర్థం కాక వైద్యులు తల పట్టుకుంటున్నారు.

మురళీముకుంద్ సభ్యత్వం పునరుద్ధరణ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 9 : ది జూబ్లీహిల్స్ కో - ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మాజీ కార్యదర్శి పి. మురళీ ముకుంద్ సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. గతేడాది సొసైటీ సర్వసభ్య సమావేశంలో పలు ఆరోపణలు చేస్తూ సభ్యులు అతని సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్మాణం చేశారు. తీర్మాణాన్ని సవాల్ చేస్తూ కో - ఆపరేటీవ్ ట్రిబ్యూనల్‌లో పిటీషన్ దాఖలు చేయగా, సభ్యుల తీర్మాణాన్ని తప్పుపడుతూ ట్రిబ్యూనల్ వెంటనే పునరుద్ధరించాలని తీర్పునిచ్చింది. ఈ మేరకు మురళీ ముకుంద్ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ సొసైటీ ఉత్తర్వులు జారీ చేసింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నాక్లయింట్ అయిన ఆర్.రమాదేవి, భర్త: ఆర్.భాస్కర్, వయస్సు: 48 సం॥రాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం. 303, వైష్ణవి మెడోస్, వైష్ణవి నెస్ట్ అపార్ట్‌మెంట్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్‌గారి సూచన మేరకు ఈ క్రింది బహిరంగ ప్రకటన చేయుచున్నాను.

నా క్లయింట్ ఈ కింద్ర తెలుపబడిన షెడ్యూల్ ఆస్తిని దాని యజమాని సయ్యద్ సాజిద్ అలీ, తండ్రి: సయ్యద్ ఒసామాన్ అలీ, నివాసం: ఇంటి నెంబర్ 13-1-2/10A, ప్రకాష్ థియేటర్, మంగళ్‌హాట్, ఆఘాపురా, హైదరాబాద్-500 006 అను వారి నుండి వ్యవసాయ భూమి కొనుగోలు చేసినారు. అందుకుగాను కొంత మొత్తమును బయానాగా కట్టి, అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రయత్నాలలో ఉన్నారు. ఇట్టి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నయెడల, ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఒక వారంరోజుల లోపుగా సంబంధిత దస్తావేజులతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. లేనియెడల, నా క్లయింట్ తదుపరి చర్యలకు ముందుకు సాగుతారు, తరువాత వచ్చు ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్‌ను బద్దుని చేయజాలవు.

షెడ్యూల్ ఆస్తి వివరములు

రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, మంచిరేవుల గ్రామ శివారులోగల సర్వే నెంబర్ 491/ఆ4, విస్తీర్ణం: 0-20 గుంటల వ్యవసాయ భూమి, దీనికి హద్దులు: ఉత్తరం: ఇరుగు పొరుగువారి భూమి, దక్షిణం: నిజాముద్దీన్‌గారి భూమి, తూర్పు: సబ్-రోడ్, పడమర: నాసక్‌రామ్‌గూడ మెయిన్ రోడ్.

సం/- రాపోలు భాస్కర్, అడ్వకేట్
O/o. ఇంటి నెంబర్: 16-2-740/7, రోడ్ నెంబర్ 1, కల్యాణ్‌నగర్, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060,
సెల్: 9848498029.